# ఇంతే ఉత్సాహంతో పని చేయాలి

● ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా ● ఆరోగ్య పాఠశాల బృందానికి సన్మానం



ఆరోగ్య పాఠశాల బృందాన్ని సన్మానిస్తున్న కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, ఏప్రిల్ 1 : ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్ రాజర్షి షా వైవిధ్య ఆలోచన రూపమైన ఆరోగ్య పాఠశాల ప్రత్యేక కార్యక్రమానికి ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి స్కోచ్ అవార్డు దక్కిన విషయం తెలిసిందే. ఆరోగ్య పాఠశాల బృందాన్ని మంగళవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షి షా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతే ఉత్సాహంతో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని 2025-26 విద్యా సంవత్సరంలో జూలై నుంచి డిసెంబర్ వరకు కొనసాగించాలని సూచించారు. అనంతరం ఆరోగ్య పాఠశాల కార్యక్రమానికి అవార్డు వచ్చేలా పని చేసిన వారిలో డీఈవో టీ ప్రణీత, ఆరోగ్య పాఠశాల జిల్లా సమన్వయ కర్త అజయ్, జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేంద్ర, డాక్టర్ వంశీ, డాక్టర్ శ్రీధర్, డీడబ్ల్యూవో కే మిల్కా, రిసోర్స్ పర్సన్‌గా పని చేసిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి అశోక్, ప్రత్యూష, సత్యనారాయణ, పోచారెడ్డి, రాములు, వేణు, ప్రతాప్, రాహుల్ ఉన్నారు.

### సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లోని శాంతినగర్‌లోని 32 వ రేషన్ నంబర్ దుకాణంలో కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ప్రజలతో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఇటీవల ప్రవేశపెట్టిన పలు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఉద్యోగ విరమణ పొందిన విద్యాశాఖ అధికారికి సన్మానం

ఉద్యోగ విరమణ పొందిన విద్యాశాఖ అధికారి టీ ప్రణీతకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. మంగళవారం కలెక్టర్ రాజర్షి షా క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ అధికారి ప్రణీతను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం కేసీబీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జనగామ జిల్లా విద్యాశాఖాధికారి ఏడీ దర్శనం భోజన్న, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత డీపీఆర్వో తిరుమల, ఐసీడీఎస్ అధికారి మిల్కా, జిల్లాలోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలు పరిష్కరిస్తా

● బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
● కుచిర్యాల తండాలో పర్యటన



బోథ్: కుచిర్యాలతండాలో పర్యటిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బోథ్, ఏప్రిల్ 1: కుచిర్యాల తండాలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని కుచిర్యాల తండాలో ఆయన పర్యటించారు. గ్రామస్తులు, మహిళలు ఎమ్మెల్యేకు హారతి పడుతూ ఘన స్వాగతం పలికారు. జగదాంబ దేవి, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తండాలో సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. మందబొగూడ నుంచి తండా వరకు బీటీ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ర్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నారాయణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, స్వామి, బొడ్డు శ్రీనివాస్, సురేందర్, అల్లాకొండ ప్రశాంత్, రూపుచంద్, రవి, సుధీర్, అభిలాష్, రమణ గౌడ్, ప్రవీణ్, బాపురెడ్డి, సోమేశ్, రమణ, గోపాల్ పాల్గొన్నారు.

### పొరదేవికి కాలినడక వెళ్తున్న భక్తులకు అన్నదానం

గుడిహత్నూర్, ఏప్రిల్ 1 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్‌లో మంగళవారం దీక్ష చేపట్టి దైవ దర్శనానికి పొరదేవి వెళ్తున్న సేవాలాల్ భక్తులకు మాజీ సర్పంచ్ పవార్ రవీందర్ నాయక్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని దీక్ష గురువు ప్రేమ్‌సింగ్ మహారాజ్ ఆశీర్వాదాలు తీసుకున్నారు. అన్నదానం ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్‌ను అభినందించారు. కార్యక్రమంలో ధర్మ ప్రచారక్ ఆడే ప్రేమ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, నాయకులు జాదవ్ భీంరావ్, జాదవ్ రమేశ్, గుణవంతరావ్, ప్రతాప్, గజానంద్, గులాబ్, సుధాకర్, ప్రశాంత్, సదానంద్, భూమన్న పాల్గొన్నారు.

ఎదులాపురం, ఏప్రిల్ 1: కఠోర దీక్షను పాటిస్తూ నార్నూర్ నుంచి పొరదేవి వరకు 200 కిలో మీటర్లు పాదరక్షలు లేకుండా పాదయాత్రగా వెళ్తున్న సేవాలాల్ భక్తులకు మంగళవారం ఆదిలాబాద్‌లోని గాయత్రి గార్డెన్‌లో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాదయాత్రగా వచ్చిన సేవాలాల్ భక్తులకు స్వాగతం పలికి దీక్ష గురు ప్రేమ్ సింగ్ మహారాజ్‌కు ఆదిలాబాద్‌లో స్వాగతం పలికి శాలువాతో సన్మానించి రథంతో పాటు పాదయాత్రగా గాయత్రి గార్డెన్‌కు చేరుకొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## హెచ్‌సీయూ భూములు రక్షించాలి

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 1 : హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూమిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి రాత్రికి రాత్రే జేసీబీతో చదును చేయడం దారుణమని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని అమ్మకానికి సిద్ధమైందని అన్నారు. ఎట్టి పరిస్థితిలో దానిని అడ్డుకుంటామని అన్నారు. అక్కడ పచ్చని చెట్లతో జంతువు, పక్షులకు ఆవాసలుగా మారిందని అన్నారు. రాష్ట్రంలో ఎంతో పేరుగాంచిన ఈ యూనివర్సిటీలో తెలంగాణ విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. తక్షణమే ఈ ప్రక్రియను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# ఆదివాసులను అభివృద్ధి చేస్తాం



మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 1 : ఆదివాసులను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో తొమ్మిది తెగల ఆదివాసీ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్‌తో కలిసి ఎస్పీ హాజరై మాట్లాడారు. ఆదివాసులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు పోలీసు శాఖ తరపున సహకారం ఉంటుందని అన్నారు. ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలు ఇష్టమని అన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అందుకు తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. యువకులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని అన్నారు. లైసెన్స్ లేనివారికి లైసెన్స్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యువత చెడుదారులు, గంజాయి, మాదకద్రవ్యాల బారిన పడకుండా, దళారుల చేతిలో మోసపోకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆదివాసీ నాయకులు తెలిపిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని విధాలుగా సహకరించడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం ఎస్పీని నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు గోడెం గణేశ్, జిల్లా సార్‌మేడి మెస్రం దుర్గు, మనోహర్, నాగోబా ఆలయ పీఠాధిపతి వెంకట్రావ్, ఆదివాసీ సార్‌మేడీలు, పటేళ్లు, నాయకులు, పెద్దలు, ఉట్నూర్ సీఐ మొగిలి, జైనథ్ సీఐ సాయినాథ్, రూరల్ సీఐ ఫణిధర్, ఎస్ఐలు మనోహర్, సునీల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### రాంజీగోండ్ వర్ధంతి పోస్టర్ విడుదల

ఉట్నూర్ మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాంజీగోండ్ నగర్‌లో ఈ నెల 9వ తేదీన మర్సుకోల రాంజీగోండ్ వర్ధంతి సభను నిర్వహించనున్నట్లు మర్సుకోల రాంజీగోండ్ ఆశయ సాధన సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మర్సుకోల తిరుపతి తెలిపారు. మంగళవారం ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో గల సమావేశ మందిరంలో 9 తెగల ఆదివాసీ నాయకులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, పెద్దలు, పటేళ్లు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్ష ఫీజు నేడే చివరి రోజు

బేల, ఏప్రిల్ 1: కాకతీయ విశ్వ విద్యాలయ పరిధిలో డిగ్రీ రెండు, నాలుగు, ఆరు సెమిస్టర్లు చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లింపు ఈ నెల 2వ తేదీలోగా చెల్లించాలని కీర్తన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్ రావ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించి పరీక్షలకు సిద్ధం కావాలని పేర్కొన్నారు.

## భైంసాలో ప్రజా ఫిర్యాదుల విభాగం

భైంసా, ఏప్రిల్ 1 : నిర్మల్ జిల్లా భైంసాలోని క్యాంపు ఆఫీసులో బుధవారం ప్రజా ఫిర్యాదుల విభాగం నిర్వహించనున్నట్లు ఎస్పీ జానకీషర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## జొన్న పంట దగ్ధం

జైనథ్, ఏప్రిల్ 1: ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని దీపాయిగూడ గ్రామంలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో జొన్నపంట దగ్ధమైంది. గ్రామానికి చెందిన ఎలాల్ గిరిధర్ రెడ్డి మూడెకరాల జొన్న పంట చేను కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బందికి అక్కడికి చేరుకొని మంటలు ఆర్పేసరికి జొన్న పంట పూర్తిగా కాలిపోయింది. దీంతో సుమారు రూ.1.50 లక్షల పంట నష్టం వాటిల్లిందని మాజీ సర్పంచ్ గంగన్న, మాజీ ఉపసర్పంచ్ కృష్ణారెడ్డి తెలిపారు.

## పేద కుటుంబానికి చేయూత

భీంపూర్, ఏప్రిల్ 1 : భీంపూర్ మండలం నిపాని గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ నీలగిరి నాగన్న ఆత్మహత్య చేసుకోగా మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. నిస్సహాయ స్థితిలో ఉన్న పేద కుటుంబానికి నిపాని గ్రామస్తులంతా కలిసి కొంత నగదు పోగుచేసి అందజేశారు. గ్రామస్తులే అంత్యక్రియల ఖర్చు భరించారు. కాగా భార్య , ఇద్దరు పిల్లల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రభుత్వం నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతులకు రుణమాఫీ చేయాలి

భైంసా, ఏప్రిల్ 1 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. మంగళవారం నిర్మల్ జిల్లా భైంసాలోని అనసూయ పవార్ నగర్ కాలనీ, కిసాన్ గల్లీలో నిర్వహించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం పంపిణీ చేయాలని, పింఛన్‌దారులు రూ.2 వేల నుంచి రూ.4వేలు పెంచాలని, అర్హులైన వృద్ధులకు, బీడీ కార్మికులకు, వితంతువులకు తక్షణమే పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, వైస్ చైర్మన్ ఫారూఖ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, దత్తాత్రి, తహసీల్దార్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## పద్య వైభవానికి నిర్మల్ జిల్లా కవులు ఎంపిక

భైంసా, ఏప్రిల్ 1 : పద్య వైభవానికి నిర్మల్ జిల్లా కవులు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన బొందిడి పురుషోత్తం రావు, బీ వెంకట్, భైంసాకు చెందిన జాదవ్ పుండలిక్ రావు పాటిల్, డీ వినాయక్ రావు ఉన్నారు. ఈ నెల 5వ తేదీన అవధాని భానుప్రకాశ్ చార్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌లోని సంస్కృతి కేంద్రంలో జరిగే పద్య వైభవ ఆవిష్కరణ మహోత్సవంలో వీరు పాల్గొంటారు. ఎంపికైన కవులను నిర్మల్ జిల్లా కవులకు కడారి దశరథ్, కొండూరు పోతన్న, నేరెళ్ల హనుమంతు, శ్రీనివాస్ గౌడ్, బసవరాజు, పోలీస్ భీమేశ్, గంగుల చిన్నన్న, కవయిత్రులు నాగ రంజని, రావుల చంద్రకళ అభినందించారు.

## శాలివాహన కార్యవర్గం

కుంటాల, ఏప్రిల్ 1 : నిర్మల్ జిల్ల కుంటాల మండల శాలివాహన నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆమెడ సాయన్న, ఉపాధ్యక్షుడిగా పెద్దులు, ప్రధాన కార్యదర్శిగా ఎర్రన్న, కోశాధికారిగా రాజారాం గజేందర్, రైటర్‌గా గణేశ్, తదితరులు ఎన్నికైనట్టు సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు సన్మానించారు.

## సీఐటీయూ మండల కమిటీ

దస్తురాబాద్, ఏప్రిల్ 1 : తెలంగాణ గ్రామ పంచాయతీ అండ్ వర్కర్స్ యూనియాన్ (సీఐటీయూ) మండల నూతన కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా బొమ్మెన రవి, ఉపాధ్యక్షులుగా ఎం నర్సయ్య, మారంపెల్లి వనిత, మారంపెల్లి నర్సయ్య, బద్రి, ప్రధాన కార్యదర్శిగా రేగుంట నర్సయ్య, రాజేందర్, కోశాధికారిగా సహాయ కార్యదర్శులుగా గోపాల్, పోశన్న, మొగిలి, గంగన్నను ఎన్నుకున్నారు.

# మారిన అధికారుల సెల్‌ఫోన్ నంబర్లు

ఎదులాపురం, ఏప్రిల్ 1: జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సెల్‌ఫోన్ నంబర్లు మారాయని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి నుంచి రైతులు కొత్త ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి జీ శ్రీధర్ స్వామి(ఎఫ్‌ఏసీ) 8977742697, ఆదిలాబాద్ సహాయ సంచాలకుడు జిల్లా కార్యాలయం కే శివకుమార్(ఎఫ్‌ఏసీ) 8977742698, సాంకేతిక అధికారి-1 కే శివకుమార్ 8977742854, సాంకేతిక అధికారి-2 వీ విశ్వామిత్ర 8977742855, సాంకేతిక అధికారి-3 టీ విశ్వనాథ్ 8977742856, పరిపాలన అధికారి పీ శైలజ 8977742857, ఆదిలాబాద్ సహాయ సంచాలకుడు (రెగ్యులర్) మహ్మద్ అశ్రఫ్ అహ్మద్ (ఎఫ్‌ఏసీ) 8977742858, బోథ్ సహాయ సంచాలకుడు (రెగ్యులర్) జీ శ్రీధర్ స్వామి 8977742859, ఇచ్చోడ సహాయ సంచాలకుడు (రెగ్యులర్) జీ రామ్‌కిషన్ 8977742860, ఆదిలాబాద్ మండల వ్యవసాయ అధికారి (రూరల్) కే నగేశ్‌రెడ్డి 8977742879, (అర్బన్) వివేక్ 8977742880, బేల మండల వ్యవసాయ అధికారి జీ సాయితేజ 8977742881, భోరజ్ మండల వ్యవసాయ అధికారి మహ్మద్ అశ్రఫ్ అహ్మద్ 8977742882, గాదిగూడ మండల వ్యవసాయ అధికారి జే యాకన్న 8977742883, జైనథ్ మండల వ్యవసాయ అధికారి జే పూజ 8977742889, నార్నూర్ మండల వ్యవసాయ అధికారి కే ఆకాశ్ 8977742890, బజార్‌హత్నూర్ మండల వ్యవసాయ అధికారి మహ్మద్ సాదీ 8977742906, బోథ్ మండల వ్యవసాయ అధికారి ఎల్ రవితేజ 8977742907, నేరడిగొండ మండల వ్యవసాయ అధికారి కే కృష్ణ వేణి 8977742908, భీంపూర్ మండల వ్యవసాయ అధికారి వై శ్రీనివాస్ రెడ్డి 8977742909, ఇచ్చోడ మండల వ్యవసాయ అధికారి బీ రమేశ్ (ఎఫ్‌ఏసీ) 8977742910, గుడిహత్నూర్ మండల వ్యవసాయ అధికారి బీ రమేష్ 8977742911, ఇంద్రవెల్లి మండల వ్యవసాయ అధికారి రాథోడ్ గణేశ్ 8977742912, సిరికొండ మండల వ్యవసాయ అధికారి రాథోడ్ శ్రద్ధారాణి 8977742913, తలమడుగు మండల వ్యవసాయ అధికారి ప్రమోద్ రెడ్డి 8977742914, తాంసి మండల వ్యవసాయ అధికారి రవీందర్ 8977742920, ఉట్నూర్ మండల వ్యవసాయ అధికారి జీ రమేశ్ 8977743059, ఆదిలాబాద్ సహాయ సంచాలకుడు (మట్టి నమూనా కేంద్రం) జీ రామ్‌కిషన్(ఎఫ్‌ఏసీ) 8977743060, ఆదిలాబాద్ వ్యవసాయ అధికారి (జీవ నియంత్రణ శాఖ) కే అరుణ 8977743061, ఆదిలాబాద్ వ్యవసాయ అధికారి (జీవ నియంత్రణ శాఖ) సయేదా సిరాజ్ ఉన్నిసా 8977743062, ఆదిలాబాద్ వ్యవసాయ అధికారి (మట్టి నమూనా కేంద్రం) సంధ్యా రాణి 8977743063, ఆదిలాబాద్ వ్యవసాయ అధికారి (మట్టి నమూనా కేంద్రం) జే దివ్య 8977743064 నంబర్లు ఉన్నాయని తెలిపారు.

# దుండగులను కఠినంగా శిక్షించాలి



మాట్లాడుతున్న ప్రధాన్ సమాజ్ మండల నాయకులు

నార్నూర్, ఏప్రిల్ 1 : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలోని నాగోబా దేవస్థానం సమీపంలోని గోండి ధర్మగురు హీరాసుక జెండాను దహనం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రధాన్ సమాజ్ నాయకుడు సిడాం రాంచందర్‌పటేల్, మాజీ సర్పంచ్ ఆత్రం వామన్ డిమాండ్ చేశారు. మంగళవారం గాదిగూడ మండలం రాంపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు..గోండి ధర్మగురు హీరాసుక్కు జెండాను దహనం చేసిన వ్యక్తులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆదివాసులను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. దుండగలపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమ కార్యాచరణ ప్రకటించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ప్రధాన్ సమాజ్ పెద్దలు గేడం ఆనంద్‌రావ్, మెస్రం దత్త, పురుషోత్తం, జ్ఞానేశ్వర్, సీతారామ్, దేవ్‌రావ్, శంబాజీ, ప్రదీప్ పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణంపై పట్టింపేది..



సుంగపూర్‌లో పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా ఉన్న క్రీడా ప్రాంగణం

నార్నూర్, ఏప్రిల్ 1 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం సుంగపూర్ గోండుగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం గ్రామీణ క్రీడాకారులకు ఉపయోగం లేకుండా పోయింది. అటుగా మండల, పంచాయతీ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. క్రీడా ప్రాంగణంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, క్రీడా సామగ్రి ఏర్పాటు చేయకపోవడం, అందుబాటులో లేకపోవడంతో వాటి పరిస్థితి దయనీయమంగా మారిందని గ్రామీణ యువత ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలో క్రీడా సామగ్రిల కిట్లు అందుబాటులో ఉన్న మండల ప్రజా పరిషత్ అధికారులు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమన్హారం. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులో తీసుకురావడంతో పాటు క్రీడ పరికరాల కిట్లను పంపిణీ చేయాలని గ్రామీణ యువత, క్రీడాకారులు కోరుతున్నారు.

## వేతనాలు విడుదల చేయాలి

దస్తురాబాద్, ఏప్రిల్ 1 : ట్రెజరీలో నిలిచిన ఆరు నెలల బకాయి వేతనాల నిధులు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో మంగళవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు నేరవేర్చాలని, గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాల అమలు, రూ 10 లక్షల ఇన్సూరెన్స్, మల్టీ విధానం రద్దుకై ఈ నెల 19 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియాన్ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దాబాల్లో మద్యపానం నిషేదం



సొనాల దాబాలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయించిన ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

బోథ్, ఏప్రిల్ 1: దాబాల్లో మద్యపానం నిషేదమని బోథ్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బోథ్, సొనాల మండలాల పరిధిలోని దాబా హోటళ్లలో మద్యపానం నిషేదాన్ని సూచిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దాబాల్లో మద్యపానం చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యజమానులు దాబాల్లో ఎవరిని కూడా మద్యం సేవించకుండా చూసుకోవాలన్నారు. లేని పక్షంలో సేవించే వారితో పాటు యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## 14వ రోజుకు చేరిన సాధన కమిటీ దీక్షలు

ఎదులాపురం, ఏప్రిల్ 1 : ఆదిలాబాద్‌లో మూతపడిన సిమెంట్ పరిశ్రమను తిరిగి ప్రారంభించే వరకు పోరాడుతామని సీపీఎం నాయకుడు లంక రాఘవులు స్పష్టం చేశారు. సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 14వ రోజుకు చేరుకున్నాయి. జోగు ఫౌండేషన్ ప్రతినిధులు దీక్షలకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఫౌండేషన్ కార్యదర్శి కోరెడ్డి ప్రవీణ్, దాసరి రమేశ్, నాయిడి నర్సారెడ్డి, బొజ్జ గంగారాం, అరిఫాబేగం, కస్తూరి పరమేశ్వర్, జక్కుల కార్తీక్ పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించాలి



గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఓపీ సేవలు ప్రారంభిస్తున్న రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్

ఎదులాపురం, ఏప్రిల్ 1 : ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే వివిధ విభాగాల్లో వైద్యులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ తెలిపారు. మంగళవారం రిమ్స్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలో గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఓపీ సేవలను ప్రారంభించారు. డాక్టర్ రాథోడ్ వివేక్‌ను వైద్యులుగా నియమించడంతో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కార్యక్రమంలో రిమ్స్ సూపరింటెండెంట్ అశోక్, ఆర్ఎంవో చంపత్ రావు, రేడియాలజిస్ట్ కళ్యాణ్ రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

## ప్లంబర్, ఎలక్ట్రీషియన్ యూనియన్ కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

బోథ్, ఏప్రిల్ 1: ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో ప్లంబర్, ఎలక్ట్రీషియన్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సింధూకర్ సంజయ్, ఉపాధ్యక్షుడిగా మంగారపు రాజు, కార్యదర్శిగా బొమ్మిడి సంతోష్, సహాయ కార్యదర్శిగా సింధూకర్ గంగాధర్, కోశాధికారిగా బిక్క రాకేశ్, సహాయ కోశాధికారిగా బలగం ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా రామిల్లి శ్రీనివాస్, మేడిపల్లి శంకర్, వలియుద్దీన్, అరుణ్, షాహీద్ ఎన్నికయ్యారు.

## సన్నబియ్యం పంపిణీ ప్రారంభం



నిర్మల్‌అర్బన్: సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 1 : సన్నబియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరుతుందని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. మంగళవారం నిర్మల్‌లోని ఆదర్శనగర్ రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముథోల్, ఏప్రిల్ 1 : నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలోని తరోడా గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పథకం కార్యక్రమాన్ని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్, ఆర్ఐ నారాయణ పటేల్, నాయకులు పాల్గొన్నారు.

దస్తురాబాద్/కడెం/ఖానాపూర్ టౌన్/ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 1 : నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం బుట్టాపూర్ గ్రామంలోని రేషన్ దుకాణంలో, కడెం మండలంలోని కన్నాపూర్ గ్రామంలో, ఖానాపూర్‌లోని చౌకధరల దుకాణం-1లో, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ ప్రారంభించారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ ఖానాపూర్ తహసీల్దార్ సుజాత, దస్తురాబాద్ పీఏసీఎస్ చైర్మన్ శైలేజరమేశ్ రావు, డైరెక్టర్ పుల్య నాయక్, డీటీ యాదవరావ్, ఆర్ఐ ఆర్తీ, రేషన్ డీలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావిలో పడి వద్యాల్ వాసి మృతి

సోన్, ఏప్రిల్ 1: నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో లక్ష్మణచాంద మండలంలోని వద్యాల్ గ్రామానికి చెందిన మామిడి భూమన్న (60) ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు ఎస్ఐ లింబాద్రి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ బావిలో కుళ్లిన స్థితిలో మృతదేహం పడి ఉందని గ్రామస్తులు నిర్మల్ రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించి వాట్సాప్ గ్రూపులో షేర్ చేయడంతో గమనించిన కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకున్నారు. మృతుడు కొద్ది రోజుల నుంచి మానసికంగా బాధపడుతున్నాడని, మార్చి 29న ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లాడు. వ్యవసాయ బావిలో కాలకృత్యాల కోసం దిగి ప్రమాదవశాత్తు బావిలో పడి నీట మునిగి చనిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు..

సారంగాపూర్, ఏప్రిల్ 1: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని వంజర్ గ్రామానికి చెందిన చాకపురం లచ్చన్న (72) మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... లచ్చన్న, అతని బంధువులు చందాల రమేశ్, చాకపురం లక్ష్మణ్ ఒకే బైక్‌పై కలిసి అదే గ్రామానికి చెందిన అనారోగ్యంతో చనిపోయిన చిన్నమ్మ ఇంటికి వెళ్తున్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డులో కుక్కలు అడ్డు రావడంతో బైక్ నడుపుతున్న చందాల రమేశ్ ఆకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో వెనుకాల కూర్చున్న చాకపురం లచ్చన్న కిందపడిపోయి గాయాలయ్యాయి. లచ్చన్నను చికిత్స నిమిత్తం నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా మృతి చెందాడు. అలాగే చందాల రమేశ్ ఎడుమ చేతికి గాయం మరో వ్యక్తి లక్ష్మణ్‌కు ఎటువంటి గాయం కాలేదు. మృతుడు కుమారుడు చాకపురం సురేశ్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.


## ట్యాంకర్‌ను ఢీ కొన్న లారీ : డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

గుడిహత్నూర్, ఏప్రిల్ 1 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సీతాగోంది గ్రామ సమీపంలో మంగళవారం జాతీయ రహదారి డివైడర్ మధ్యలోనున్నా మొక్కలకు నీరు పోస్తున్న ట్యాంకర్‌ను వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ మహ్మద్ జాలీంకు తీవ్రగా యాలయ్యాయి. వెంటనే హైవే అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## సెల్ ఫోన్ దొంగ అరెస్ట్

ఎదులాపురం, ఏప్రిల్ 1: ఆదిలాబాద్‌లోని రేణుక హోటల్‌లో పని చేస్తున్న గేడం మనీశ్ మార్చి 31వ తేదీన పని ముగించుకొని రాత్రి హోటల్‌లోనే పడుకున్నాడు. అదే రోజు తన సెల్ ఫోన్ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టారు. మంగళవారం వినాయక చౌక్‌లో తనిఖీలు చేస్తున్న క్రమంలో మహారాష్ట్ర కిన్వాట్ జాదవ్ ప్రవీణ్‌ను పట్టుకొని విచారించగా సెల్‌ఫోన్ దొంగలించినట్లు ఒప్పుకున్నాడు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

## బీటీ పత్తి విత్తనాల ధరలు తగ్గించాలి



మాట్లాడుతున్న ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్

బోథ్, ఏప్రిల్ 1 : పెంచిన బీటీ-2 పత్తి విత్తనాల ధరను వెంటనే తగ్గించాలని ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రం 2025 -26 సంవత్సరానికి గాను పత్తి ప్యాకెట్‌పై రూ.37 పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. గతేడాది ఉన్న ప్యాకెట్ ధర రూ.864కే విక్రయించాలని డిమాండ్ చేశారు. రైతులపై భారం పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు పెంచొద్దన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నారాయణ, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ భీంరావ్ పాటిల్, నాయకులు బుచ్చన్న, రామారావు, గంగయ్య, రాము, లక్ష్మణ్, పోశెట్టి పాల్గొన్నారు.